RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి74 పేజీలు 04 గురువారం28 ఆగస్టు2025



## పెన్షన్లు తెచ్చింది మనమే

మన సాక్షి గొంతుక డెస్క్ తెలుగురాష్ట్రాల్లో సంక్షేమానికి చిరునామా తెలుగుదేశం పార్టీనే అంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు 'పింఛన్లను దశలవారీగా పెంచి, ప్రజల సంక్షేమంలో ముందుంటున్నాం' అని స్పష్టం చేశారు.వైసీపీ విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన గట్టిగా చెప్పారు

## దేశంలోనే ధనిక వినాయకుడు

మన సాక్షి గొంతుక డెస్క్ ఇన్సూరెన్స్ అంటే కేవలం మనుషులకు, జంతువులకు, లేదా వాహనాలకు మాత్రమే ఇన్సూరెన్స్ ఉంటుంది. కానీ ఇప్పుడు తాజాగా గణపతి మండపానికి ఏకంగా కొన్ని కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ కలిగి ఉన్నది.474 కోట్లలో బంగారం, వెండి ఆభరణాలను కవర్ చేసే ఆల్ రిస్క్ ఇన్సూరెన్స్ పాలసీ విలువ రూ.67 కోట్లు. 2024లో దీని విలువ రూ.43 కోట్లు కాగా.. 2023 లో రూ.38 కోట్లు ఉంది. ఇక రూ.375 కోట్లలో అత్యధిక వాటా వ్యక్తిగత, ప్రమాద బీమా స్వచ్ఛంద సేవకులు, వాలెట్లు, సెక్యూరిటీ గార్డులను కవర్ చేస్తుంది. అగ్నిప్రమాదం భూకంపం ముప్పు వంటి వాటికోసం ప్రత్యేకంగా మరో రెండు కోట్ల రూపాయల బీమా తీసుకున్నట్లు సమాచారం.ముంబై వంటి ప్రాంతాలలో చాలామంది సెలబ్రిటీలు వెళ్లి మరీ పాల్గొంటూ ఉంటారు. నగరంలోని కింగ్స్ సర్కిల్ జీఎస్బీ సేవా మండలిలో అత్యంత సంపన్న గణపతి మండపముగా పేరు సంపాదించింది.. ఇక్కడ గణేష్ ఉత్సవాలు దాదాపు ఆగస్టు 27 నుండి ఆగస్టు 31 వరకు ఐదు రోజుల ఉత్సవాలు నిర్వహించనున్నారు.. ఇకపోతే ఈసారి ఈ వినాయకుడిని 69 కిలోల బంగారు ఆభరణాలు, 336 కిలోల వెండితో అలంకరించారు.





## అన్ని చర్యలు తీసుకుంటున్నాం

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ముఖ్యంగా కామారెడ్డి, మెదక్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా అలర్ట్ గా ఉందని.. ప్రజలకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కామారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించామని.. ఎన్డీఆర్ ఎఫ్ బృందాలను ఆ జిల్లాలకు పంపించామన్నారు మంత్రి శ్రీనివావస్ రెడ్డి.

## 1,071 మందిని కాపాడినం



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విస్తృతమైన సహాయక చర్యలను చేపట్టింది. ఇప్పటి వరకు వరదల్లో చిక్కుకున్న 1,071 మందిని సురక్షితంగా బయటకు తరలించామని తెలంగాణ సీఎంవో ప్రకటించింది.అదనంగా, వరద ప్రభావిత ప్రాంతాల్లో 1,000 మందికి ఆహార సరఫరా జరిగిందని వెల్లడించింది. ఈ ఆపరేషన్లలో స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్థానిక పోలీసు బృందాలు పాల్గొన్నాయి.

## మోదీ కానుక ఎలక్ట్రికల్ ఆటోల పంపిణీ

మన సాక్షి గొంతుక డెస్క్ మోదీ కానుక కార్యక్రమంలో భాగంగా మహిళలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఉచిత ఎలక్ట్రికల్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏ ఇంట్లోనైతే మహిళలకు ఇంటి తాళం చెవి అప్పగిస్తారో ఆ ఇల్లు బాగుపడుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల దేశ బడ్జెట్ ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతిలో పెట్టడంవల్లే ఆర్థిక ప్రగతిలో మన దేశం పరుగులు పెడుతోందన్నారు.11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరుకుందని, దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మహిళల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు

## మీలాగా ఫామ్ హౌస్ లో కూర్చోలే..



మన సాక్షి గొంతుక డెస్క్ మీ లాగా ఫామ్ హౌస్ లో కూర్చునే ప్రభుత్వం తమది కాదని అన్నారు. తాము ప్రజల బాగోగులను పట్టించుకుంటామని చెప్పారు. బాగా ప్రభావితమైన మెదక్, కామారెడ్డి జిల్లాలకు సహాయక బృందాలను పంపామన్న భట్టి విక్రమార్క అక్కడ ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలను ఆపడం ఎవరి వల్లా కాదన్న విషయం కేటీఆర్ కు తెలిసినా కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని, మీ నాయనలాగా ఫామ్ హౌస్ లో కూర్చుని ప్రజలను పట్టించుకోకుండా తాము ఉండలేదని స్పష్టం చేశారు.

మన సాక్షి
గొంతుక

గురువారం28
ఆగస్టు2025

# చాలి చాలని జీతాలతో గడుపుతున్న చెత్త సేకరణ కార్మికులు



మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//రామగుండంకార్పొరేషన్ ఏరియా.మున్సిపల్ వర్కర్స్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితం రెయిన్ కోట్ల పంపిణి చేసిన నగర పాలక సంస్థకు పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ లు నగర పాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన వాటర్ ట్యాంక్ ఆవరణలో జరిగిన కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చేతికి గ్లౌజులు, మూతికి మాస్కులు, డెటాల్ లోషన్, సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, టవలల్స్, చెప్పులు మరియు ఇతర పని ముట్లు ఇవ్వాల్సి ఉండగా చాలా కాలం నుండి ఇవ్వడం లేదని, వీరికి సరైన సౌకర్యాలు కల్పించక పోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే అవి లేక అనారోగ్యానికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కావున వెంటనే వారికి రక్షణగా వారికి కావాల్సిన వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్, పారిశుద్ధ్య విభాగం అధికారులు వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రతి డివిజన్ లో ఇంటింటికి చెత్త సేకరణ చేసేకార్మికులకు అదనంగా రోడ్లను ఊడవడం, చెత్త బండ్లపై వెళ్ళడం, కాలువలు మరియు ఇతర పనులు అధికారులు చెప్పడం వల్ల వారు అధిక పని భారం వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, కావున చెత్త సేకరణ చేసే కార్మికులకు వేతనాలు అతి తక్కువగా ఇవ్వడం వల్ల పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారికి ఇచ్చే వేతనాలు సరిపోవడం లేదని, చాలిచాలని జీతాలతో దుర్భర జీవితాలు గడుపుతున్నారని అన్నారు. పని చేస్తున్న కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, జిల్లా కలెక్టర్ స్పందించి రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న చెత్త సేకరణ కార్మికులకు చట్ట బద్ధమైన సౌకర్యాలు, వేతనాలు చెల్లించాలని, డివిజన్ల సంఖ్య పెరిగినందున కార్మికుల సంఖ్యను పెంచాలని, అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను ఆరోగ్యం కుదుట పడినందున తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా డివిజన్ లలో పని చేస్తున్న కార్మికులను మార్చకుండా యథావిధిగా కొనసాగించాలని, వారిని మానసిక వేదింపులకు గురి చేయకుండా సమయ పాలన పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో మహిళా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇంటింటికీ మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లామట్టి గణపతులనె పూజిద్దాంపర్యావరణాన్ని పరిరక్షిద్దాం కాలుష్యాన్ని కట్టడి చేద్దాం అనే సంకల్పం తో బుధవారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో వినాయక చవితి పండుగ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, గజెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేసారు ఈ సందర్భంగా ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మట్టి తో చేసిన గణపతి విగ్రహాలనే పూజించి పర్యావరణా పరిరక్షణ కు సహకరించగలరని కోరారు ఈ సందర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియచేసారు



# ప్రజాసేవకు తాజా మాజీ కార్పొరేటర్ దంత శ్రీనివాస్

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ ఆదేశాల మేరకు 33 వ డివిజన్ లో విద్యుత్ టైమర్ లను పునరుద్ధరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.. మున్సిపల్ పరిధి స్థానిక 33 వ డివిజన్ లోని పలు కాలనీలలో సాయంత్రం వేళ విద్యుత్ టైం కు వెలగడం లేదని స్థానిక ప్రజలు స్థానిక 33వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మరియు విద్యుత్ అధికారులకు తెలియజేసిన వెంటనే సిబ్బంది పంపించి కొత్త టైమర్ లను అమర్చడం జరిగింది..ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ: - డివిజన్ లోని పలు కాలనీలకు సంబంధించిన ప్రజలు విద్యుత్ లైట్స్ సమయపాలన లేకుండా వెలుగుతున్నాయని తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి విద్యుత్ టైములను అమర్చినందుకు గౌరవ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మరియు విద్యుత్ అధికారులకు వారి సిబ్బందికి డివిజన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



# ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా,లక్ష్మీ గణపతి అన్న ప్రసాద వితరణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద లక్ష్మీ గణపతి ఆలయం వద్ద 551 మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా వితరణ చేయడం జరిగింది.కార్యక్రమ అధ్యక్షుడు,ముఖ్య అతిథి ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని ఈ సంవత్సర ప్రత్యేకత మనము నవరాత్రులు దేవుని పూజించాక ఆ విగ్రహాన్ని మన పూల తోటలో గాని మన పేరట్ల గానీ నిమజ్జనం చేసినట్లయితే అందులో నుండి ఒక చెట్టు వస్తుందని పూల మొక్క గాని పుష్పము గాని కూరగాయల మొక్కలు గాని రావడం జరుగుతుంది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమ విశిష్ట అధితులుగా ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా గౌరవ సలహాదారులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య,ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పజ్జూరి గోపయ్య హాజరయ్యారు.జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు,కోశాధికారి బెజగం భిక్షపతి,మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని,ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి అనూజ,రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్,శర్విరాల ఉపేందర్,మాశెట్టి రవీందర్,గాదె శ్రీనివాసు,కాపర్తి శ్రీనివాసు,కార్యదర్శి గంగిశెట్టి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు మేల్కొనకపోతే బానిసత్వమే గతి బీసీ నేత ధనుంజయ నాయుడు




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 27 హైదరాబాద్ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పట్ల బీసీలు మేల్కొని ఐక్య ఉద్యమాలను నిర్మించకపోతే బీసీలకు బానిసత్వమే గతి అవుతుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును ఆమోదించకుండా గత ఐదు నెలలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు హైదరాబాద్ వేదికగా సత్యాగ్ర దీక్ష చేపట్టడం హాస్యాస్పదమని, హిందుత్వాన్ని నమ్ముకొని బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుందని.... అయితే అదే హిందూ మతం లో ఉన్న బీసీలు బిజెపి అనుసరిస్తున్న విధానాలను సునిశితంగా గమనించాలని, బీసీ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిలో బీసీలు ఎందుకు ఉండాలి అని ఆయన ప్రశ్నించారు.మార్వాడి గో బ్యాకు కాదు... ఇప్పుడు కావాల్సింది బీసీ వ్యతిరేకి గో బ్యాక్ అని ఆయన అన్నారు కొంతమంది అగ్రవర్ణ పార్టీ పెత్తందారులు ఆడించే నాటకమే మార్వాడి గో బ్యాక్ అని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పుదోవ పట్టించడానికి అగ్రవర్ణ పార్టీలు వాడే నాటకమే ఈ మార్వాడి గో బ్యాక్ అని హైదరాబాద్ తో సహా అనేక తెలంగాణ ప్రముఖ పట్టణాల్లో ఇతర రాష్ట్రాల చెందిన వ్యాపారులు కాంట్రాక్టర్లు ఉన్నారని వారందరినీ కాదని మార్వాడి గో బ్యాక్ అనటంలో ఆంతర్యం ఏమిటో బీసీలు గ్రహించాలని బీసీ ఉద్యమాన్ని బలహీనపరచడం కోసం ప్రజల దృష్టి మరల్చడం కోసం చేస్తున్న నాటకంలో భాగం అని ఆయన అన్నారు.



# క్యాంప్ కార్యాలయంలో గణపతి హెూమం పూజ



మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, రామగుండం శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాగూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాగూర్ గణపతి హెూమం పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం శుభప్రదంగా సాగింది.విధిగా నిర్వహించిన గణపతి హెూమం ద్వారా నియోజకవర్గంలో శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు

# వినాయక మండపానికి 10,000/- వేల విలువ గల రేకులు అందజేసిన . గాదె.సుధాకర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// రామగుండం నియోజకవర్గం అంతర్గామ మండలం.నవరాత్రి ఉత్సవాల నిర్వహణ వల్లే ఆధ్యాత్మికత వాతావరణం పెంపొందుతుంది. గాదె సుధాకర్ఆకెనపల్లి గ్రామంలో గొల్లవాడకు సంబంధించిన వినాయక విగ్రహ మంటపానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కోఆర్డినేటర్ గాదె సుధాకర్ చిన్నారి హవిజ్ఞ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు గ్రామ ప్రముఖుల సమక్షంలో రేకులు అందజేయడం జరిగినది. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ వినాయక మంట పాల ఏర్పాటు వల్ల నవరాత్రోత్సవాల వల్ల ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతున్నదని, యువతతో పాటు ప్రజలంతా సన్మార్గంలో నడవడానికి మార్గం సుగమం అవుతున్నదని, మానవ జన్మకు ఆధ్యాత్మికత ఆలోచనలే సార్థకతను చేకూరుస్తాయని ఆ వినాయకుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రేకులు అందజేయడం చాలా ఆనందంగా ఉందని ఇంత మంచి కార్యక్రమానికి పిలవగానే విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ అధ్యక్షులు మద్రి రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సామల శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు గెల్లు కుమార్, మెండే మధు,గుడికందుల గురువయ్య,గెల్లు కుమార్,గెల్లు కుమార్(చేరాలు),మెండే రమేష్ (లడ్డు బాబు), మెండే మల్లయ్య, శ్రీరాముల సత్తయ్య,బొద్దుల రవి,బొద్దుల శ్రీనివాస్,మెండే కిష్టయ్య, మెండే లక్ష్మణ్,గంగాధరి గణేష్,గుర్రాల సజన్ తదితరులు పాల్గొన్నారు

# ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి పోటెత్తిన భక్త సముద్రం...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 27 హైదరాబాద్ నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖైరతాబాద్ మహాగణపతి వద్ద భక్తుల సందడి నెలకొంది. భారీ వర్షం లోను విశ్వశాంతి మహాశక్తి గణపతిగా దర్శనమిస్తున్న ఖైరతాబాద్ గణేశుడు దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల మేర క్యూ కట్టి మరి దర్శనం చేసుకుంటున్నారు. 69 అడుగుల ఎత్తు 28 అడుగుల వెడల్పుతో నెలకొన్న మహాగణపతికి కుడివైపు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి గణేషుడికి ఎడమవైపు ఖైరతాబాద్ గ్రామదేవత గజ్జలమ్మను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. 1954లో ఒక్క అడుగుతో సింగరి శంకరయ్య కృషితో ప్రారంభమైన ఖైరతాబాద్ గణేష్ చరిత్ర నేటికీ పదిలంగా కొనసాగుతుంది 2014లో 60 ఏళ్లు పూర్తయినందుకు 60 ఫీట్లు 2024లో 70 ఏళ్లు పూర్తి అయినందుకు 70 ఫీట్ల గణపతిని ప్రతిష్టించారు. ఈ సంవత్సరం కూడా ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని యుద్ధాలు ముగిసి ప్రపంచశాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తూ 69 ఫీట్ల విశ్వశాంతి మహాశక్తి గణపతిని నిర్వాహకులు ప్రతిష్టించారు. ఈ మహాగణపతి దర్శనం కోసం వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి క్యూ లైన్ లో నిల్చుని మరి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దర్శన భాగ్యం చేసుకుంటున్నారు.



# ఆదర్శ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పర్యావరణ సంరక్షణ ప్రతీ ఒక్కరి బాద్యత అని,రసాయనాలతో కూడిన రంగుల విగ్రహలతో పర్యావరణం కాలుష్యమవుతుంది.అందుకే మట్టితో చేస్తున్న వినాయకుని విగ్రహలను జనగామలోని ఆదర్శ హై స్కూల్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తయారు చేశారు.పాఠశాల యాజమన్యం విధ్యార్థులను ప్రోత్సహిస్తూ మట్టి వినాయకుడు తయారి తో పాటు విధ్యార్థుల చేత వినాయకుని ఆకారంలో విన్యాసం,అలాగే వినయక ఉపాన్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సహజంగా దొరికే బంకమట్టితో విగ్రహలను తయారు చేయడం గురించి ఆదర్శ హై స్కూల్ 7వ తరగతి విద్యార్థిని గౌస్యా చక్కటి ఉపన్యాసం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తరపున కరస్పాండెంట్ పిన్నింటి ఉపేందర్ రెడ్డి మరియు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పిన్నింటి స్వాతి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గోన్నారు.




# మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా రంగంలోకి షీ టీమ్స్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 27 హైదరాబాద్ నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుపుకుంటున్న గణేష్ నవరాత్రుల నేపథ్యంలో మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా రంగంలోకి షీ టీమ్స్ దిగాయి. అన్ని ప్రధాన గణేష్ మండపాల వద్ద షీ టీమ్స్ గ్రూపులుగా విడిపోయి నిగా పెట్టాయని షీ టీం డీసీపీలు హెచ్చరించారు. మహిళా భక్తులు యువతుల పట్ల ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ప్రధాన అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు మహిళలు యువతులు ఎక్కడైనా వేధింపులకు గురైతే సమాచారం ఇవ్వాలంటే 9490616555 రాచకొండ షీ టీం 8712662111 సైబరాబాద్ షీ టీం 9490617444 మరియు డయల్ 100 112 నంబర్లకు కాల్ చేసి తెలియజేయాలని వెంటనే షీ టీం రంగంలోకి దిగి ఆకతాయిల పని పడుతుందని మహిళ షీ టీం డీసీపీలు తెలియజేశారు.



# ఘనంగా వినాయక చవితి వేడుకలు

మన సాక్షి గొంతుగా ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 27.

కెకెఓసిపి సమీపంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం దేవేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలు నిర్వహించాలని నిర్వాహకులను కోరారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రామరాజు, సి ఎం ఓ ఏ ఐ మందమర్రి ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి, ఆగస్టు 27.

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం సీఐ శశిధర్ రెడ్డి గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు పండుగను ఆనందంగా జరుపుకునే క్రమంలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.గణేష్ మండపాల ఏర్పాట్లు గురించి పోలీస్ వారికి సమాచారం అందించాలని, విగ్రహం సైజు, బరువు, ఉత్సవాల తేదీలు, నిమజ్జనం వివరాలు, కమిటీ సభ్యుల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని, అనుభవజ్ఞులైన వారి ద్వారా మాత్రమే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయించుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ లేదా మున్సిపాలిటీ, విద్యుత్ శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, వివాదాస్పద స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేయకూడదన్నారు.మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్వాహకులు పూర్తి బాధ్యత వహించి రాత్రిపూట కనీసం ఇద్దరు కమిటీ సభ్యులు కాపలాగా ఉండి, చిన్న పిల్లలు, వృద్ధులను మండపాల వద్ద పడుకోనివ్వరాదన్నారు. మండపంలో మండే స్వభావం ఉన్న పదార్థాలు లేదా పటాకులు ఉంచకూడదన్నారు. అగ్నిప్రమాదాలు జరిగితే వాటిని అదుపు చేయడానికి ఇసుక, నీటిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.ఉదయం 8 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, ఇతర మతాలు, కులాలను కించపరిచే పాటలు లేదా అసభ్యకరమైన పాటలు పెట్టరాదన్నారు. గణేష్ మండపం వద్ద లేదా ఊరేగింపులో డీజేలను వాడటం పూర్తిగా నిషేధం అన్నారు. ఊరేగింపు సమయంలో ముస్లిం ప్రార్థనల వేళ మసీదుల వద్ద మైకులు ఆపి, ప్రశాంతంగా వెళ్ళాలని, మండపాలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఏర్పాటు చేయాలన్నారు.నిమజ్జనం పర్యావరణ పరిరక్షణనిమజ్జనం రోజున పోలీసులు సూచించిన మార్గాల్లో మాత్రమే ఊరేగింపు నిర్వహించాలని, ఊరేగింపు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చూసుకోవాలని, ఊరేగింపు సమయంలో వాలంటీర్లను నియమించుకుని కమిటీ సభ్యులు విగ్రహంతో పాటు ఉండాలన్నారు. మద్యం తాగి



నిమజ్జనంలో పాల్గొనరాదన్నారు. సమావేశం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి గణపతులను పూజించాలని సీఐ శశిధర్ రెడ్డి కోరారు. మట్టి గణపతులను నిర్వాహకులకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్, ఎలక్ట్రిసిటీ ఏఈ, గణేష్ మండపాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

## మాజీ కార్పొరేటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యేలుగం లీలావతి సత్యనారాయణ

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న మట్టి గణపతి విగ్రహాలను పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖ ఆదేశాలతో ప్రజలకు స్థానిక నాయకులు వినాయకులను పంపిణీ చేశారు.అటవీ,దేవాదయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు 1000 మట్టి విగ్రహలను ప్రజలకు పంపిణి చేస్తున్నామని 23వ డివిజన్ మాజి కార్పొరేటర్,మాజి స్టాండింగ్ కమిటి మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా యెలుగం లీలావతి సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజలందరూ మట్టి గజపతులు పూజించి పర్యవరణన్ని కాపాడాలని కోరుకున్నారు.ఇట్టి కార్యక్రమం లో భాషకర్ల హరిక్రిష్ణ పటేల్,మంత్రి కమాలకర్,లక్కర్స్ మోగిళి,రావుల రాజీవ్,గోండ ప్రసాద్,ఆడేపు శ్రలత,ఉమ,రమ ఉన్నారు.



# 800 వందల మట్టి విగ్రహాలు పంపిణి చేసిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):వినాయక చవితికి పండుగ పర్వదినాన్న మట్టి గణపతులనే వాడాలని ప్లాస్టరప్ తో జీవారసులకు ముప్పు వాటిల్లుతుందని భక్తులకు శంభునిపేట జంక్షన్ లో ఏర్పాటు చేసిన మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంపిణి చేసినకార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ దంపతులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....గత 5సంవత్సరాల నుండి ఏ ఆటంకము లేకుండా స్వయంగా తయారుచేసి భక్తులకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.గత వారం రోజుల నుండి మా కుటుంబ సభ్యులం అందరం కలిసి మట్టితో గణపతులను తయారు చేయడం మా అదృష్టం అని ఆనందాన్ని తెలిపారు.గత 2 రోజుల నుండి శంభునిపేట జంక్షన్ లో ఇప్పటికి 800 వందల మట్టి విగ్రహాలు పంపిణి చేశామన్నారు.భగంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు.అందరికి గణపతి ఆశీస్సులు కలగాలని కోరారు.ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ మహిళా ప్రెసిడెంట్ శృతి మహిళా,41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు,మున్సిపాలిటీ సిబ్బంది జవాన్లు తదితరులు పాల్గొన్నారు.




# హత్యాయత్నం చేసిన నిందితుడు అరెస్ట్

## మందమర్రి ఎస్సై రాజశేఖర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి:మందమర్రి, ఆగస్టు 27.

అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించకుండా, అడిగిన వ్యక్తిని చంపి,ఆ అప్పు నుండి తప్పించుకోవాలని చూసిన పాత నేరస్తుడిని మందమర్రి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఆయుధాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మందమర్రి ఎస్సై కె. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన ఎన్నం మొండి భార్య, సుమారు రెండు సంవత్సరాల క్రితం మరణించిందని, ఆమె జీవించి ఉన్నప్పుడు అదే ప్రాంతానికి చెందిన దేవసాని నరేందర్‌కు కొంత డబ్బు అప్పుగా ఇచ్చింది. ఆమె మరణానంతరం, బాకీ డబ్బులను తిరిగి ఇవ్వాలని ఎన్నం మొండి తరచుగా నరేందర్‌ను అడుగుతున్నాడని,ఈ నేపథ్యంలో అప్పు తీర్చకుండా తప్పించుకోవడానికి ఎన్నం మొండిని అడ్డు తొలగించుకోవాలని నిందితుడు నరేందర్ నిర్ణయించుకుని తేది 25.08.2025 రాత్రి సమయంలో ఎన్నం మొండి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్నప్పుడు, ఒక స్టీల్ పైపుతో వెళ్లి అతనిపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడన్నారు. దాడిపై బాధితుని కుమార్తె అయిన బాకం రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. దర్యాప్తులో భాగంగా బుధవారం నిందితుడైన దేవసాని నరేందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతను నేరాన్ని అంగీకరించాడన్నారు.నిందితుడు గతంలో కూడా పలు నేరాలకు పాల్పడినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. అరెస్ట్ చేసిన నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.



# మట్టి వినాయకుని పూజించండి పర్యావరణాన్ని కాపాడండి

## మందమరి ఎస్సై రాజశేఖర్

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా మందమర్రి

మన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో మందమరి ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు మట్టి వినాయకుని పూజించండి పర్యావరణాన్ని కాపాడాలని మట్టి వినాయకుడిని పూజించడం వలన నీటి కాలుష్యం అలాగే పర్యావరణ కాలుష్యం ఉండదని కాబట్టి అందరు కూడా మట్టి వినాయకుని పూజించాలని కోరారు పర్యావరణాన్ని కాపాడడంలో యువత భాగస్వామ్యం కావాలని రసాయనిక రంగుల విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లె అవకాశం ఉందని మందమరి ఎస్సై రాజశేఖర్ సూచించారు.

మన సాక్షి
గొంతుక



## బోయగుడిసెల రోడ్డుకు మోక్షం ఎప్పుడో?

### గుంతలతో ప్రజల ఇబ్బందులు తీవ్రం




మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్, ప్రతినిధి : నంచర్ల గ్రామం నుండి ఎల్కి చెరువు తాండా మీదుగా బోయగుడిసెల వరకు విస్తరించి ఉన్న సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి దుర్గతి స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. గుంతలతో నిండిన ఈ రహదారి వర్షాకాలంలో మడుగులా మారడంతో ప్రయాణం అత్యంత కష్టసాధ్యంగా మారుతోంది. అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్‌లు రహదారి దుస్థితిని కారణంగా చూపి సేవలు అందించలేకపోతున్నాయి, దీంతో గర్భిణీలు మరియు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానికుల వివరాల ప్రకారం, గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ఈ రహదారిని బీటీ రోడ్డుగా నిర్మించేందుకు రెండు దశలుగా నిధులు మంజూరు చేశారు. మొదటి దశలో నంచర్ల నుండి ఎల్కి చెరువు తాండా వరకు రోడ్డు నిర్మాణం పూర్తయింది. అయితే, ఎల్కి చెరువు తాండా నుండి బోయగుడిసెల వరకు ఒకటిన్నర కిలోమీటర్ల రెండో దశ నిర్మాణాన్ని ఆనాటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే రద్దు చేసి, నిధులను వేరే ప్రాంతానికి మళ్లించారు. దీంతో బోయగుడిసెలకు చేరే రహదారి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది.

### ప్రభుత్వం స్పందించాలని ప్రజల విజ్ఞప్తి



బోయగుడిసెల గ్రామ యువకుడు బోయ బుగ్గయ్య మాట్లాడుతూ, "మా గ్రామ ప్రజల తరఫున, రెండో దశ రహదారి నిర్మాణానికి నిధులను మళ్లీ మంజూరు చేసి, బోయగుడిసెల వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ సమస్యపై త్వరితగతిన స్పందించి, రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ రహదారి పనులు త్వరగా పూర్తయ్యేలా కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన

## గణేశ్ ఉత్సవాలు .



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి.ఒకవైపు భారీ వర్షాలు పడుతున్నప్పటికీ కొంత ఇబ్బందికరమైన వాతావరణంలో నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసినారు.చిన్నమండవ ఎస్సీ కాలనీ అంబెడ్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల నిర్వహించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు పులిహోర,స్వీట్లు పంపిణీచేశారు . ఈ కార్యక్రమంలో మరిదు లక్ష్మి నారాయణ,గుండ్ల మహేష్,గుండ్ల యాకోబు, వెంకటేశ్వర్లు,నాగరాజు,ప్రసన్నగురు,భాను,ముకేష్,సాయి , హరిబాబు,శ్రీను (డాక్టర్ ),నాగ, కళ్యాణి వెంకటేశ్,గోపి చంద్, సాయి కిరణ్,సిద్దు భక్తులు పాల్గొన్నారు.

## ముగాజీవాల ప్రాణాలు తీసినా విద్యుత్ తీగలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 27 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామం లో మారం రాజు తండ్రి బొందయ్య గోవిందపల్లి శివరావ్ ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంకి చుట్టూ ఫినిషింగ్ లేకపోవడంతో గొర్రెలకు కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడి అక్కడే మృతి చెందయి, గొర్రెల కాపరి యజమాని దుఃఖంతో ఆవేదన వ్యక్తం చేశాడు.తక్షణమే అధికారులు స్పందించి షాక్ గురై చనిపోయిన మగజీవాల యజమాని మారం రాజుకు పరిహారం ఇవ్వాలని గ్రామ ప్రజాలు గొర్లకాపరులు డిమాండ్ చేశారు,గొర్ల కాపరులకు విద్యుత్ శాఖ అధికారులు న్యాయం చెయ్యాలి అని కోరుతున్నారు.

## అనాధ మృతదేహానికి అంత్యక్రియలు

### నిర్వహించిన ఆర్కే ఫౌండేషన్..



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ యందు మూడు రోజుల క్రితం రెండవ నెంబర్ ప్లాట్ఫారం దగ్గర వెయిటింగ్ హాలు యందు గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు సుమారు 50 నుండి 55 సంవత్సరాలు కలిగిన వ్యక్తి అనారోగ్య కారణాల వలన సహజ మరణం చెందినాడు.ఇట్టి వ్యక్తికి సంబంధించి కుటుంబ సభ్యులుగాని బంధువులు గాని ఎవరు రాకపోవడం వల్ల ఖమ్మం ఎస్ హెచ్ ఓ కే .శ్రీనివాసరావు మరియు మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్ రెడ్డిల ఆదేశానుసారం సదరు గుర్తుతెలియని వ్యక్తికి ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ఈరోజు అంత్యక్రియలు నిర్వహించారు.ఎక్కడ అనాధ మృతదేహం ఉన్న కుటుంబ సభ్యులకు కూడా చేయలేని ఎంతో గొప్ప సేవను గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో కష్టతరంగా నిరంతరం నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణను పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

## బోయిన్ పల్లి పెట్రోల్ బంక్ లో అగ్ని ప్రమాదం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 27 హైదరాబాద్ బోయిన్ పల్లి లోని పెట్రోల్ బంకులో అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఓవర్ ఈట్ అయినా బైక్ పెట్రోల్ నింపుకునేందుకు వచ్చి పెట్రోల్ పోసుకుంటుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటలు అక్కడే ఉన్న ఇంకో బైక్ కు అంటుకోగా రెండు బైకులు మంటలలో దగ్ధమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన పెట్రోల్ బంకు సిబ్బంది పక్కనే ఉన్న వాటర్ తీసుకొని వచ్చి మంటలను ఆర్పి వేశారు. ఈ మంటలు చెలరేగడంతో సికింద్రాబాద్ పటాన్ చెరువు మెయిన్ రహదారి కావడంతో భయంతో వాహనదారులు పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు స్థానికులు పెట్రోల్ బంక్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న బోయిన్ పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని తాత్కాలికంగా పెట్రోల్ బంకును మూసివేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎందుకు ఈ వివక్ష ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిని అనేనా



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం నారాయణపురం ఎస్సీ కాలనీ దామెర్ల పృథ్వి స్వేరో ఇంటి ముందర రోడ్డు వేయకపోవడం గల కారణం ఏమిటి ?ఎందుకు ఈ వివక్ష నేను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్తో తిరగటం వలన దీనికి కారణం గత సంవత్సరం మొరపెట్టినా సరే ఇంతవరకు కూడా రోడ్డు వేపించలేదు.ఎందరికో మొరపెట్టిన కనీసం పట్టించుకోలేదు ఎందుకు అంటే మీ పార్టీ మనిషిని కాదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రోడ్లు బాగుపడతాయని చెప్పేసి అనుకున్నాం కానీ ఇంత వివక్ష చూపిస్తారని అనుకోలేదు మా ఊరిలో ఈ ఒక్క సీసీ రోడ్డే ఎందుకు వేపించలేదు అంటే నేను మీ మనిషిని కాదనేగా.మధిర నియోజకవర్గ మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క మన మండలానికి 100 కోట్ల శాంక్షన్ చేసిన అని చెప్పుకోవటం తప్ప ఇంతవరకు ఇక్కడేమి పనులు జరగట్లేదు అనడానికి ఇదో నిదర్శనం అని.కనీసం ఇప్పటికైనా ఈ రోడ్డు పరిష్కరిస్తారని ఆశిస్తున్నా ను.

### 15 వేలకు పైగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

## దరఖాస్తుల పెండింగ్...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 27 హైదరాబాద్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ఇప్పటివరకు సుమారు 15 వేలకు పైగా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి. దరఖాస్తు చేసుకొని నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు అందలేదని కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు మన సాక్షి తెలిపారు. అనేక ప్రాంతాల్లో జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయాల చుట్టూ రోజు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినా కూడా సమస్య పరిష్కారం కావడం లేదని వారు వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా చాలా నియోజకవర్గాల్లో ఈ సమస్య జటిలంగా ఉందని తెలుస్తుంది. దీనికి కారణం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ నిధులు లేక అధికారులు ఈ విషయాన్ని దాటవేస్తూ వస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాష్ట్ర యంత్రాంగం ఈ విషయంపై దృష్టి సారించి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులు పరిశీలించి నిధులు మంజూరు చేయాలని వారు మీడియా కు తెలిపారు.



### ఘనంగా గుండ్లగడ్డ కృష్ణభావి గణపతి

## నవరాత్రులు ప్రారంభం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల మహోత్సవంలో భాగంగా మొదటి రోజు పురోహితులు కృష్ణమాచార్యులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలతో దీప ధూప నైవేద్యాలతో అలంకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది అని తెలిపారు.ఆలయ కార్యకర్తలు గజేనేని త్రియంబకేష్,ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్,విరాట్ శేషు,దుబాయ్ శీను,గట్టు దామోదర్,ప్రవీణ్ కుమార్,శివ కుమార్,లింగమూర్తి సోమయ్య,కట్కూరి శ్రీనివాస్, శంకర్ ప్రసాద్,బాబురావు, సత్తయ్య,గోగీకర్ శివాజీ , అనిల్,గోగికల్ బాలాజీ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.



## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి :

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 27బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని శ్రీ లింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఘననాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సంధర్భంగా ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కర్నే బాబు, కొండి స్వామి, కర్నే నాగరాజు, కర్నే బంగార్రాజు, సిరిగోజి రామ్ చరణ్ తేజ్, చందు, సూర్య చరణ్ తేజ్, స్వామి, ప్రణయ్, విష్ణు చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు,

### మరకత శివాలయం ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు గణేశుడికి ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు దంపతులు వారి నివాసంలో వినాయక చవితి మొదటి రోజు గణేషుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దయాకర రాజు మాట్లాడుతూ గణేషుడి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలని, స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు. తొమ్మిది రోజుల పాటు వినాయకుడి నవరాత్రులు ఘనంగా జరుపుతామని పేర్కొన్నారు.




## ఘనంగా ప్రారంభమైన గణేష్ చవితి ఉత్సవాలు...

ఖిల్లా ఘనపూర్ మండల్ఆగస్టు 27మనసాక్షి గొంతు క :
వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల్ భరత్ నగర్ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమం లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పిల్లలు గ్రామ యువత గ్రామ పెద్దలు పాల్గొన్నారు...